# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్

బి.ఎస్.ఎన్.ఎల్. (రిజిష్టర్ నెం. 4906)
తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్.

సర్క్యులర్ నెం.14/2025

తేది. 25-01-2025

డియర్ కామ్రేడ్స్,

## గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలతో

2వ వి.ఆర్.ఎస్.పై అక్టోబర్ 2024 నుండి చాలా వార్తలు వింటున్నాము. అప్పుడైతే 2వ వి.ఆర్.ఎస్.విండోఓపెన్ అయ్యే తేదీలు గూడ తెలియవచ్చినవి. ఈ వార్త సర్దుమనిగిందని అనుకున్నంతలో 19-12-2024 న డాట్‌లోని అధికారులు పై లెవల్‌లో చర్చించి బి.ఎస్.ఎన్.ఎల్.లో సెకండ్ వి.ఆర్.ఎస్.కు ప్రపోజల్ పంపించమని కార్పొరేట్ అధికారులకు చెప్పింది వాస్తవం. దానికి మన అధికారులు అగమేఘాల మీద తేది. 23-12-2024న మేనేజ్‌మెంట్ కమిటీ మరియు బి.ఎస్.ఎన్.ఎల్. బోర్డుల మీటింగులు పెట్టి ప్రపోజల్స్‌ను డాట్‌కు పంపించినారు. ఇది కూడా వాస్తవము. కానీ వారు ఏమి పంపించినది తెలియదు. బి.ఎస్.ఎన్.ఎల్. / ఎం.టి.ఎన్.ఎల్. బోర్డులు ఒక్కటే కనుక ముందుగా ఎం.టి.ఎన్.ఎల్.లో 4 వి.ఆర్.ఎస్.ను ఆమోదిస్తూ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు పంపించారు. ఎందుకంటే ఎం.టి.ఎన్.ఎల్. లిస్టెడ్ కంపెనీ కనుక దీనిలో స్టాఫ్‌ను తగ్గించే విధి విధానలను చర్చించి. గుజరాత్ మాడల్ ప్రకరము 45 సం॥ల వయస్సు పూర్తి చేసిన వారు 4వ వి.ఆర్.ఎస్.కు అర్హులని తెలియజేశారు. ఆ తరువాత క్యాబినేట్ ఆమోదము పొందిన తర్వాత అధికారికంగా ఆర్డర్లు వస్తాయి. ఎం.టి.ఎన్.ఎల్.లో ఇప్పటికే 3 సార్లు వి.ఆర్.ఎస్. ఇచ్చారు. దాని పరిణామాలు అందరికీ తెలుసు ఇప్పుడు వారి ఆధ్వర్యంలో ఉన్న సర్వీసులు (ఢిల్లీ, ముంబాయి) బి.ఎస్.ఎన్.ఎల్. మేయింటన్ చేయడానికి ఒప్పందం జరిగింది. ఢిల్లీ, ముంబయిలలో కలిసి ఎం.టి.ఎన్.ఎల్.లో 2000 పై చిలుకు ఉద్యోగులు వున్నారు. మరి 4 వ వి.ఆర్.ఎస్. వారికి వస్తే ఇంకెంత మంది మిగులుతారో చూడాలి.

పై ప్రక్రియ సఫలీకృతం కాగానే బి.ఎస్.ఎన్.ఎల్.లో 2వ వి.ఆర్.ఎస్. ఇవ్వాలని ప్రభుత్వ ఆలోచన అని తెలుస్తోంది. ఇప్పుడు బి.ఎస్.ఎన్.ఎల్.లో 55 వేల మంది ఉద్యోగులు (ఎగ్జిక్యూటీవ్ -నన్ ఎగ్జిక్యూటీవ్) లు వున్నారు. వారిలో 35% అంటే 19 వేల మందిని సెకండ్ వి.ఆర్.ఎస్.లో పంపించాలన్నది డాట్ ఆలోచన. ఒకటి మాత్రము వాస్తవము డాట్‌లోని అధికారులకు బి.ఎస్.ఎన్.ఎల్. అంటే కోపం మరియు ఎప్పుడు వారు ఉద్యోగులు ఎక్కువగా వున్నారని వారి వాదన. ఇది గత 2, 3, సంవత్సరాల నుండి నడుస్తున్న కథ. ఇది ఇలా జరుగుతుంటే బి.ఎస్.ఎన్.లోని అధికారులు వాస్తవాలు చెప్పడం లేదు. ఎప్పుడు అడిగినా సెకండ్ వి.ఆర్.ఎస్. బి.ఎస్.ఎన్.లో లేదని చెప్పుచున్నారు. కొత్త సంవత్సరం రోజున మన సి.ఎం.డి.గారు మాట్లాడుతూ **"నో వి.ఆర్.ఎస్."** అని చెప్పినారు. మరియు అందరము కష్టపడి పనిచేసి బి.ఎస్.ఎన్.ఎల్.ను లాభాలలోనికి తేవాలని అప్పుడు మన సమస్యలన్నీ కూడా సఫలీ కృతం కాగలవని చెప్పారు. అంటే సెకండ్ వి.ఆర్.ఎస్. ప్రస్తుతం డాట్‌లో పెండింగులో పెట్టారు. మరియు 15 వేల కోట్ల రూపాయలు కావలని డాట్ అధికారులు కేంద్ర ప్రభుత్వాన్ని అడిగినట్లు తెలిసింది. అవి వస్తే 2 వ వి.ఆర్.ఎస్. బి.ఎస్.ఎన్.ఎల్.లో వస్తుంది.

కావున ఏది వాస్తవం, ఏది అవాస్తవం అని చెప్పుట కష్టం. బి.ఎస్.ఎన్.ఎల్.లో వున్న యూనియన్లు, అసోసియషన్లు సెకండ్ వి.ఆర్.ఎస్.ను వ్యతిరేకిస్తున్నారు. ఒక వేళ దీనిపై ఆందోళన కార్యక్రమం చేపడితే మనం ముందుండాలి. బి.ఎస్.ఎన్.ఎల్.లో అన్ని పనులు ఔట్ సోర్సింగ్ వారికి అట్టిపెట్టారు. రిక్రూట్‌మెంట్ లేదు. కారుణ్య నియామకాలపై పెదవి విప్పుట లేదు. పరిస్థితిని అగమ్య గోచరంగా మారుస్తున్నారన్నది వాస్తవం. ఈ మధ్యలో కేంద్ర ప్రభుత్వం వారి ఉద్యోగులకు 8వ పే కమీషన్ వేయడానికి నిర్ణయించినది. దాని వల్ల మనపై వత్తిడి ఎక్కువగా పెరుగుతుంది. ఉద్యోగులలో చాలా రకాలుగా ఆలోచనలు మొదలైనవి. మరి కేంద్ర ప్రభుత్వం మన వేజ్ రివిజన్ మరియు పి.ఆర్.సి. ఇవ్వడానికి అడ్డంకులు ఎందుకు సృష్టిస్తున్నది అనేది ప్రశ్న. ఇది గ్రహించాలని విజ్ఞప్తి.

2. 3వ వేజ్ రివిజన్ గురించి 19-12-2024న జరిగిన సమావేశం తర్వాత పరిష్కారానికి దగ్గరలో వున్నామనుకున్నాము. కానీ దాని చైర్మన్ గారైన శ్రీ సౌరబ్ త్యాగి గారు వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకొని తేది. 03-01-2025న వెళ్ళిపోయారు. మళ్ళీ ఇప్పుడు కొత్త చైర్మన్‌గా శ్రీ సోని గారిని నియమించారు. వారు సమావేశము యొక్క తేదీలు తెలియజేసిన తర్వాత సమావేశం జరుగుతుంది. మరి

వీరు తీసుకునే నిర్ణయాలపై వేజ్ రివిజన్ కమిటీ ఆధారపడి యున్నది. ఏది ఏమైనా స్టాగ్నేషన్ బాధలు ఒక్క కొలిక్కి వచ్చే మార్గము ఎంత ప్రయత్నించినా సఫలీకృతం కావడం లేదు. ఎవరెన్ని చెప్పినా కార్మికులలో ఓపిక నశించినది. చాలా చాలా నిరుత్సాహంగా వున్నారు. దీనికి బాధ్యులు కేంద్ర ప్రభుత్వ విధానాలు మరియు బి.ఎస్.ఎన్.ఎల్. / డాట్ అధికారుల మొండితనం. కావున మనందరము విభేదాలు మరిచి పోరాటాలు చేయుటకు ముందుండాలని కోరుచున్నాను.

3. తేది. 01-01-2025 నుండి 4.3 % ఐ.డి.ఎ. పెరిగింది. అంటే 224.5 + 4.3 - 228.5 % తేది. 01-01-2025 నుండి రాగలదు. ఇదివరకు ఐ.డి.ఎ. 3 నెలలకు ఒకసారి చివరి తేదీలో ప్రకటించే వారు. కానీ ఈ మధ్యలో ప్రకటించడము చాలా ఆలస్యముగా జరుగుచున్నది. మరియు ఆర్డర్లు రావడం కూడా ఆలస్యంగా జరుగుచున్నది. ఇది ప్రభుత్వ విధానమని గుర్తించాలి.

4. ఎ) ఎన్.ఎఫ్.టి.ఇ. 2025 క్యాలెండర్లను అన్ని జిల్లాలలో ప్రారంభింపచేశారు. అదే విధంగా కా॥ ఓ.పి. గుప్తాగారి 13వ వర్ధంతిని తేది. 06-01-2025న జరిపి ఆ మహానాయకుడికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న వారందరికి సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నది.

బి) ఎన్.ఎఫ్.టి.ఇ. 2025 క్యాలెండర్లను ప్రింట్ చేయడంలో మరియు జిల్లాలకు పంపించడంలో సహకరించిన కా॥ జి.కె. హనమంతరావు ఎ.సి.ఎస్., కా॥ ప్రసన్న, కా॥ శ్రీనివాస్, మరియు కా॥ గీత జిల్లా కార్యదర్శి సర్కిల్ ఆఫీసు వారికి నమస్సుమాంజలులు.

సి) కా॥ ఎన్. సురేందర్, జె.ఇ. హుజురాబాద్ గారు తేది. 30-11-2024న పదవీ విరమణ చేశారు. వారు సర్కిల్ యూనియన్‌కు రూ. 5000/-లు విరాళంగా ఇచ్చారు. వారికి సర్కిల్ యూనియన్ ధన్యవాదములు తెలియచేస్తున్నది.

5. 40 వ నేషనల్ కౌన్సిల్ సమావేశము తేది. 13-01-2025న డైరెక్టర్ (హెచ్.ఆర్.)గారి అధ్యక్షతన జరిగింది. సమావేశం మధ్యలో సి.ఎం.డి. గారు కూడా హాజరై బి.ఎస్.ఎన్.ఎల్.లో జరుగుచున్న పరిణామాలపై మాట్లాడినారు. ఏజెండాలోని సమస్యలు కాకుండా స్టాఫ్ సైడ్ వారు కొన్ని ముఖ్య విషయాలపై చర్చించినారు. (1) బి.ఎస్.ఎన్.ఎల్.లో సెకండ్ వి.ఆర్.ఎస్. తేవద్దని చెప్పుతూ దానిని వ్యతిరేకిస్తున్నామని తెలియజేశారు. (2) 3వ వేజ్ రివిజన్‌పై చర్చలు తొందరగా ప్రారంభించి పరిష్కరించాలని కోరినారు. (3) ప్రమోషన్ పాలసీని రివ్యూ చేయాలని కోరినారు. (4) స్టాఫ్‌నకు ఇచ్చే సోప్, టవల్, పెన్ను, యూనిఫాం పై చర్చ తీవ్రంగా జరిగింది. కావున దానిని పరిష్కరిస్తానని మేనేజ్‌మెంట్ చెప్పింది. (5) సి.ఎస్.సి.లను మన స్టాఫ్‌తో నడిపించాలని, ఎఫ్.టి.టి.హెచ్.లో పనిచేయడానికి అందరికీ ట్రైనింగ్ ఇవ్వాలని చెప్పగా సూచనా ప్రాయంగా ఒప్పుకున్నారు. (6) నాన్ ఎగ్జిక్యూటివ్ స్టాఫ్‌కు కూడా మొబైల్ పెసిలిటీని కల్పించాలని కోరారు. (7) రూల్ 8, 9 బదిలీలలో కొంత వెసులు బాటు కల్పించలని కోరారు. (8) నేషనల్ కౌన్సిల్ తర్వాత స్టాడింగ్ కమిటీ సమావేశాలు పెట్టాలని మరియు అన్ని లెవల్స్‌లో కౌన్సిల్ సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. ఏజెండాపై చర్చించిన విషయాలపై మినిట్స్‌లో రాగలవని గుర్తించాలి.

6. ఇప్పుడున్న మన సి.ఎం.డి. గారి పదవీ కాలాన్ని 6 నెలలకు పొడిగించారు (తేది.15-01-2025 నుండి 14-07-2025)వీరు బి.ఎస్.ఎన్.ఎల్./ఎం.టి.ఎన్.ఎల్. మరియూ బి.బి.ఎన్.ఎల్.కు కూడా సి.ఎం.డి.గా వ్యవహరిస్తారు.

7. కా॥ బి. రాంబాబు, రిటైర్డ్ లైన్ ఇన్స్‌పెక్టర్ మరియు హైదరాబాద్‌లో సీనియర్ నాయకులు గారు తేది. 22-01-2025న విజయవాడలో గుండెనొప్పితో మరణించినారు. వారు అలసటలేని నాయకులు. లైన్‌స్టాఫ్ సమస్యలు పరిష్కరించుటలో చాలా పట్టుదలతో వుండేవారు. మరియు సాధించేవారు. వారు సమావేశాలు జరిగినప్పుడు, వారి చేసిన సేవ మరువలేనిది. వారి మృతిపట్ల ఎన్.ఎఫ్.టి.ఇ. సర్కిల్ యూనియన్ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నది.

విప్లవాభివందనములతో...

భవదీయుడు,

ఎ. రాజమౌళి

**(కా॥ ఎ. రాజమౌళి)**

సర్కిల్ కార్యదర్శి, ఎన్.ఎఫ్.టి.ఇ.తెలంగాణ



Scanned with OKEN Scanner